**ఇథియోపియా ప్రధాన మంత్రితో ద్వైపాక్షిక చర్చలు నిర్వహించిన ప్రధాన మంత్రి (డిసెంబర్ 16, 2025)**

డిసెంబర్ 16, 2025

ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈ రోజు అడిస్ అబాబాలోని నేషనల్ ప్యాలెస్ వద్ద ఫెడరల్ డెమోక్రాటిక్ రిపబ్లిక్ ఆఫ్ ఇథియోపియా ప్రధాన మంత్రి గౌరవనీయులైన డాక్టర్ అబీ అహ్మద్‌తో భేటీ అయ్యారు.ప్యాలెస్ వద్దకు చేరుకున్న తర్వాత, ప్రధాన మంత్రి డాక్టర్ అబీ అహ్మద్ ప్రధాన మంత్రి మోదీని సాదరంగా స్వాగతించారు మరియు ఘన స్వాగతం కుడా పలికారు.

2. ఇరువురు నాయకులు, పరిమితం చేయబడిన మరియు ప్రతినిధి-స్థాయి విధానాలలో ఒకరితో ఒకరు సమావేశమయ్యారు. శతాబ్దాల నాటి పౌర సంబంధాలు మరియు ప్రజల మధ్య పరస్పర సంబంధాల ద్వారా బలోపేతం చేయబడిన మన ద్వైపాక్షిక సంబంధాల యొక్క మొత్తం శ్రేణి పై వారు ప్రతిబింబించారు. ఈ సంబంధం యొక్క ప్రాముఖ్యతను దృష్టిలో ఉంచుకుని, భారతదేశం-ఇథియోపియా సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి పెంచడానికి నాయకులు అంగీకరించారు. దక్షిణార్ధ గోళ దేశాల భాగస్వాములుగా, ఒక సమగ్ర ప్రపంచాన్ని నిర్మించడానికి రెండు దేశాలు దోహదపడాలి అని వారు పేర్కొన్నారు. 2023 లో తాము అధ్యక్షత వహించిన సమయంలో ఆఫ్రికన్ యూనియన్‌ను G20 సభ్యునిగా స్వాగతించడం భారతదేశానికి విశేష గౌరవం అని ప్రధానమంత్రి మోదీ ప్రధానంగా పేర్కొన్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడి నేపథ్యంలో మరియు ఉగ్రవాదం పై అంతర్జాతీయ పోరాటాన్ని బలోపేతం చేయడానికి సంఘీభావం అందించినందుకు ఇథియోపియాకు ప్రధాన మంత్రి ధన్యవాదాలు తెలిపారు.

3. వాణిజ్యం మరియు పెట్టుబడి, ఆవిష్కరణ మరియు సాంకేతికత, విద్య మరియు సామర్థ్య నిర్మాణం మరియు రక్షణ రంగంలో సహకారంతో సహా భారతదేశం మరియు ఇథియోపియా మధ్య బహుముఖ భాగస్వామ్యంలో పురోగతిని ఇరువురు నాయకులు సమీక్షించారు. ఆరోగ్య భద్రత, డిజిటల్ ఆరోగ్యం, సాంప్రదాయక ఔషధం, జన్ ఔషధి కేంద్ర, ఆహార భద్రత, స్థిరమైన వ్యవసాయం, సహజ వ్యవసాయం మరియు వ్యవసాయ-సాంకేతిక రంగాలలో ఇథియోపియాతో సహకారాన్ని పెంచడానికి భారతదేశం యొక్క సుముఖతను ప్రధాన మంత్రి తెలియజేశారు. దేశాల మధ్య సన్నిహిత అభివృద్ధి భాగస్వామ్యం

ప్రజల మధ్య ఉన్న బలమైన సంబంధాలకు మరింత విలువను జోడిస్తోందని నాయకులు ప్రధానంగా పేర్కొన్నారు.

4. రెండు దేశాల మధ్య ఆర్థిక భాగస్వామ్యాన్ని ఇరువురు నాయకులు సమీక్షించారు. వారు డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్, మైనింగ్, కీలక ఖనిజాలు మరియు క్లీన్ ఎనర్జీ రంగాలలో సహకారం పై చర్చించారు. విశ్వసనీయ భాగస్వాములుగా, భారతీయ కంపెనీలు ఇథియోపియన్ ఆర్థిక వ్యవస్థలో 5 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు పెట్టాయని, ముఖ్యంగా తయారీ మరియు ఫార్మాస్యూటికల్స్ యొక్క ముఖ్య రంగాలలో, 75,000 కంటే ఎక్కువ స్థానిక ఉద్యోగాలను సృష్టించాయని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

5. దక్షిణార్ధ గోళ దేశాల సమస్యల పై కలిసి పనిచేయడానికి రెండు దేశాల ప్రధానమంత్రులు తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఐక్యరాజ్యసమితితో సహా బహుపాక్షిక రంగాలలో సహకారం పై వారు చర్చించారు. వాతావరణ మార్పు, పునరుత్పాదక ఇంధనం మరియు విపత్తు ప్రమాదం తగ్గింపు వంటి అంశాల పై మరింత సహకారం కోసం వారు పిలుపునిచ్చారు మరియు ఈ సందర్భంగా అంతర్జాతీయ బిగ్ క్యాట్ అలయన్స్ (IBCA), విపత్తు స్థితిస్థాపక మౌలిక సదుపాయాల కూటమి (CDRI), గ్లోబల్ బయోఫ్యూయల్ అలయన్స్ (GBA) మరియు అంతర్జాతీయ సౌర కూటమి (ISA) వంటి అంతర్జాతీయ సంస్థల పాత్రను వారు స్వాగతించారు. తమ అధ్యక్షతలో బ్రిక్స్ భాగస్వాములుగా మరియు ప్రతిపాదిత భారతదేశం-ఆఫ్రికా ఫోరం సదస్సు కోసం ఇథియోపియాతో కలిసి పనిచేయడానికి భారతదేశం ఎదురుచూస్తోందని ప్రధానమంత్రి శ్రీ మోదీ పేర్కొన్నారు.

6. చర్చల తరువాత, ఇరువురు నాయకులు ఈ రంగాలలో మూడు అవగాహన ఒప్పందాల మార్పిడి చేశారు: ఐక్యరాజ్యసమితి శాంతి రక్షణ కార్యకలాపాల శిక్షణ; కస్టమ్స్ విషయాలలో పరస్పర పరిపాలనా సహాయం; మరియు ఇథియోపియా విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ వద్ద డేటా సెంటర్ ఏర్పాటు.

7. ప్రధానమంత్రి మోదీ గౌరవార్థం ప్రధానమంత్రి డాక్టర్ అబీ ప్రత్యేక విందును ఏర్పాటు చేశారు. ప్రధాన మంత్రి డాక్టర్ అబీను భారతదేశాన్ని సందర్శించమని ప్రధానమంత్రి మోదీ ఆహ్వానించారు, దీనిని ఆయన అంగీకరించారు.

**అడిస్ అబాబా**

డిసెంబర్ 16, 2025